క్లుప్తంగా

రోడ్డుపై ప్లాస్టిక్ కవర్లు వేయొద్దు



ప్లాస్టిక్ కవర్లను తొలగిస్తున్న కార్మికులు

సుల్తానాబాద్: రహదారి పక్కన ప్లాస్టిక్ కవర్లు వేయొద్దని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ప్రజలను కోరారు. మంగళవారం రహదారి వెంబడి వేసిన ప్లాస్టిక్ కవర్లను మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారులు, ఇంటి యజమానులు రోడ్డుపై వేయడంతో డ్రైనేజీల్లోకి వెళ్లి మురుగు నీరు నిల్వ ఉంటోందని, దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

బేగంపేటలో స్వచ్ఛభారత్



ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ బుర్ర పద్మ

రామగిరి: మండలంలోని బేగంపేటలో సోమవారం నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వలంటీర్ కన్నూరి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆసుపత్రి ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. సర్పంచ్ బుర్ర పద్మ, యువజన సంఘం నాయకులు బుర్ర శంకర్, నాగవెల్లి శ్రావణ్, సందెల సంతోష్, నాంపల్లి కుమార్‌స్వామి, పిడుగు సతీశ్, తిరుమలేష్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతి



షీల్డ్ అందజేస్తున్న బాలాజీ

ముత్తారం: మండలంలోని సీతంపేటలో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సర్పంచ్ పులిపాక నగేశ్ అందజేశారు. విన్నర్‌గా జక్కుల ప్రశాంత్ జట్టు, రన్నర్‌గా నూనేటి నగేశ్ జట్టు నిలిచాయి. మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, మాజీ ఉపసర్పంచ్ లింగం రామయ్య, నాయకులు కురాకుల పర్వతాలు, లింగం చంద్రయ్య, గంగుల కుమార్, దుండ్ర మధుకర్, ఆర్గనైజర్ నూనేటి మధూకర్ ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేటకు చెందిన దాడి యశ్వంత్ అనారోగ్యంతో హైదరబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం రూ.2.50లక్షల విలువగల ఎల్‌వోసీని యశ్వంత్‌కు అందజేశారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం భోజన్నపేట-మూలసాల గ్రామాల మధ్య హుస్సేన్ మియా వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంను కూల్చేందుకు కుట్రపన్నిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చెక్‌డ్యాంను నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, మేకల శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజాధనంతో నిర్మించిన కట్టడాలను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూగర్భజలాలు వృద్ధి చెందడంతో పాటు పరిసర ప్రాంత రైతులు సాగుచేసే పంటలకు సాగునీరందించేలా నిర్మించిన చెక్‌డ్యాంను కూల్చేందుకు యత్నించిన, వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలు



విజేతలతో ఎస్సై శ్రీనివాస్

కాల్వశ్రీరాంపూర్: పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలు అని ఎస్సై టి.శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని మొట్లపల్లిలో మేకల యశోద స్మారకార్థం ఆమె కుమారుడు మేకల మల్లేశ్ నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్సై బహుమతి అందించారు. సర్పంచు గోనె శ్యాం, ఎంపీటీసీ బొల్లమల్ల కౌసల్య, ఉపసర్పంచ్ మల్లేశం పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో మంగళవారం రూ.29లక్షల పంచాయతీ, రూ.8లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా పల్లె ప్రజలకు సౌకర్యాలు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. మండలంలోని రాఘవాపూర్‌లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచులు కొమ్ము శ్రీనివాస్, ఆడెపు వెంకటేశం, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు కరుణాకర్, అభిలాష్, సాగర్, రేణుక, మల్లేశ్, రాజేందర్, మల్లయ్య, సంపత్, ఓదెలు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్‌టీయూ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్, కృష్ణమూర్తి ఎమ్మెల్యేను సత్కరించారు. నాయకులు సారయ్య, అన్నయ్య, మద్రత్, సంపత్ అబ్బయ్య, ఉప్పురాజు ఉన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి

ఎలిగేడు: పెద్దపల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఎలిగేడు మండలం శివుపల్లిలోని ఎమ్మెల్యే విజయరమణారావు స్వగృహంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీ డబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ త్వరలోనే జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టుల ఇంటిస్థలాలతోపాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడబ్లూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్,ప్రధానకార్యదర్శి సుంక మహేశ్, జిల్లా నాయకులు మారం తిరుపతిరెడ్డి, బోయిని వినోద్, సుంక శ్రీధర్, సబ్బు సతీష్, కల్లపల్లి దేవేందర్, ఓంకార్, బొల్లి సత్యం, పిట్టల పరమేశ్, గోపీకృష్ణ, చొప్పరి సుమన్, బాలరాజ్ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు



సుల్తానాబాద్‌లో గోవులకు పూజ



రామగుండం: నోముపూజలో నవ దంపతులు



కాల్వశ్రీరాంపూర్: వాయినం ఇస్తున్న మహిళ



జ్యోతినగర్: ముగ్గు వేస్తున్న మహిళ



యైటింక్లయిన్‌కాలనీ: ముగ్గు వేస్తున్న మహిళలు

సంక్రాంతి సరదాలను పంచే సంబరాల పండుగను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని నవ దంపతులు నోముకున్నారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా పంతగులతో సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండుగను పురస్కరించుకొని మహిళలు పరస్పరం పసుపుబొట్టు వాయినం ఇచ్చుకున్నారు. వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలతోపాటు రేగుపండ్లు, గరకపోసలు, ధాన్యాలు ఉంచారు. పతంగులు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



బహుమతి ప్రదానం చేస్తున్న సీఐ జగదీశ్

ఓదెల: మండలంలోని గుంపులలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు బహుమతి అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ తిప్పారపు శారద, మాజీ ఎంపీటీసీ రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో ఉన్న పూసాలలో సంక్రాంతి సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సీఐ జగదీశ్ బహుమతులు అందజేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో వేసిన ముగ్గులకు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బహుమతులు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వలస నీలయ్య, వలస భాస్కర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, సిద్ధ తిరుపతి పాల్గొన్నారు.

రామగుండాన్ని అభివృద్ధి చేయండి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థకు సంబంధించిన సీఎస్సార్ నిధులను నియోజకవర్గంలోని ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుతో కలిసి ఆయన జ్యోతిభవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీపీసీ బూడిదను ఆయా ప్రాంతాల్లోని స్థానికంగా ఉన్న సొసైటీలకు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. గతంలో మాదిరిగా సీఎస్సార్ నిధులను ఇతర ప్రాంతాలకు కేటాయించకుండా రామగుండం ప్రాంతంలోని గ్రామాలతో పాటు పునరావాస గ్రామాల ప్రజల మౌలిక వసతుల కల్పనకు మంజూరు చేయాలని సూచించారు. సమావేశంలో ఏజీఎం(హెచ్‌ఆర్) బిజయ్‌కుమార్ సిగ్దర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరగాలి

గోదావరిఖనిటౌన్: ధర్మం గెలవాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ అన్నారు. స్థానిక రాజ్యలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో మంథని చందు అధ్యక్షతన మంగళవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎంఎస్‌పీ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంథని చందు, అధికార ప్రతినిధిగా సిరిసిల్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి దశరథం, ఉపాధ్యక్షులు బాపు, కిషన్, శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, కొమురయ్య, రాజయ్య, రాజయ్య, సాగర్‌ను ఎన్నుకున్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రజనీకాంత్, అధికార ప్రతినిధిగా రమేశ్, ప్రధాన కార్యదర్శి సాగర్, ఉపాధ్యక్షులు రమేశ్, శ్రావణ్, కార్యదర్శి అజయ్, రవితేజ, చండపాక చందు నియమితులయ్యారు. ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్‌గా పనిచేసిన రాజేందర్, సీనియర్ నాయకుడు రవి రాష్ట్ర కమిటీలో నియమితులైనట్టు పేర్కొన్నారు.

మల్లికార్జునస్వామి లగ్నపట్నం

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మల్లికార్జునస్వామి, కేతమ్మల లగ్నపట్నం వైభవంగా నిర్వహించారు. 17న బుధవారం నాగవెల్లి పట్నం, అగ్నిగుండాల కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ, ఆలయ కమిటీ సభ్యులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం, బద్దం మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ డిస్ట్రిబ్యూటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ప్రింట్‌మీడియా డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ నాయకులు దిడ్డిరాజయ్య, కల్వల రాజేశం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా నుంచి పలువురు ప్రింట్‌మీడియా డిస్ట్రిబ్యూటర్లు హైద్రాబాద్‌లో జరిగిన ప్రథమసభలో పాల్గొనేందుకు తరలివెళ్లారు.

సకాలంలో సరుకులు అందించాలి

కాల్వశ్రీరాంపూర్: వినియోగదారులకు డీలర్లు సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ జాహెద్ పాషా రేషన్ డీలర్లను ఆదేశించారు. మండలంలోని మొట్లపల్లిలో మంగళవారం రేషన్‌షాపు తహసీల్దార్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రేషన్ షాపు ముందు స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్‌ఐ ఉదయశ్రీ, రికార్డు అసిస్టెంట్ మహేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వేణుగోపాలస్వామి రథయాత్ర

రామగిరి: మండలంలోని కల్వచర్లలో సోమవారం వేణుగోపాలస్వామి రథయాత్ర నిర్వహించారు. సర్పంచ్ గంట పద్మ, ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య, అర్చకులు సాగరాచార్యుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

ఇరువురిపై కేసు నమోదు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కాట్నపల్లి గ్రామంలో డబ్బుల విషయంలో సోమవారం జరిగిన గొడవలో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజేందర్ తెలిపారు. గ్రామానికి చెందిన కూకట్ల మల్లేశం, కూకట్ల రాజయ్యకు ఇచ్చిన డబ్బులను సోమవారం మల్లేశం ఇవ్వాలని అడగడంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రాజయ్య కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు మల్లేశంపై, మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై రాజయ్య, శ్రీనివాస్, సంపత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోగొట్టుకున్న బంగారం అప్పగింత

గోదావరిఖని: ఈనెల 14న స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని మంగళవారం పోలీసుల సమక్షంలో అప్పగించారు. స్థానిక వినోభానగర్‌కు చెందిన తోకల సతీశ్ అక్క పద్మకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో లక్ష్మీనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదే సమయంలో 5గ్రాముల బంగారు ఉంగరం ఎక్కడో పోయింది. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా క్రైం పార్టీ సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని సీసీ కెమెరాల సాయంతో దొరికిన వారిని గుర్తించారు. దొరికిన వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బాధితులకు బంగారు ఉంగరం అప్పగించినట్లు వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు పేర్కొన్నారు.

ఫోన్ అప్పగింత

రామగిరి: రామగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని రామయ్యపల్లికి చెందిన అలుగొండ రాజు తన ఫోన్ పోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా మంగళవారం ఎస్సై రవిప్రసాద్ బాధితుడికి ఫోన్ అందజేశారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వేంకటేశ్వరాలయంలో మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు నేతృత్వంలో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ 100మంది స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచు మాదాసు సతీశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన ముత్యం శంకరమ్మకు గ్రామానికి చెందిన రేండ్ల కుమారస్వామి రూ.10వేలు అందజేశారు. శంకరమ్మ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చింది. కుమారస్వామి ఆమెను పరామర్శించి నగదు అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మొగిళిగౌడ్ ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాలలో సోమవారం రాత్రి గడ్డివాము దగ్ధమైంది. ముస్త్యాలలోని ప్రజలు సంక్రాంతి వేడుకల్లో ఉండగా గ్రామంలోని మాజీ సర్పంచ్ నడిపల్లి కళరాణి రాజేశ్వరరావు ఇంటికి సమీపంలోని గడివాముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. గడ్డివాములు నివాస గృహాలకు అతి సమీపంలో ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ లావణ్య వెంటనే ఫైర్‌స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

101 కలశాలతో ప్రత్యేక పూజలు



సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో మహిళలు 101 కలశాలు, గౌరమ్మతో ప్రత్యేక పూజలు చేశారు. సంక్రాంతి సందర్భంగా కలియుగ వైకుంఠం వ్రతం నోముకున్నారు. మహాదేవునికి విశేషంగా అభిషేకం, అర్చన, వీరభద్ర స్వామి పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

గెస్ట్ హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో జయశీల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఏఈఈ శంకర్, స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని సందర్శించారు. గదులను, పరిసరాలను పరిశీలించారు. కావాల్సిన నిధులు కేటాయిస్తానని, సాధ్యమైనంత త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్, కాంగ్రెస్ బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలి



స్థలాన్ని పరిశీలిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: గోదావరి తీరంలోని సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం గోదావరి తీరంలో సమ్మక్క గద్దెల ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సహకారంతో భక్తుల సౌకర్యార్థం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు వసతుల ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సివిల్ డీజీఎం నాగేశ్వర్‌రావు, డీవైఎస్‌ఈ వసంత్‌కుమార్, ఈఈ కోటేశ్వర్‌రావు ఉన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు



ట్రోఫీ అందిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్, ఎంపీపీ

పాలకుర్తి: బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ నేత వ్యాళ్ల హరీశ్‌రెడ్డి (వీహెచ్‌ఆర్) ఫౌండేషన్ సౌజన్యంతో ముంజంపల్లిలో శ్రీవేంకటేశ్వర యూత్ సభ్యులు ఈనెల 14-16వ తేదీల్లో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం పోటీలు ముగిశాయి. ఏడు జిల్లాల నుంచి 34 జట్లు పాల్గొనగా రాజంపేటకు చెందిన బజరంగ్ టీం విన్నర్‌గా నిలిచింది. షీల్డ్‌తో పాటు రూ.20వేలు గెలుచుకుంది. వేములవాడకు చెందిన జట్టు విన్నర్‌గా నిలిచి కప్, రూ.15వేల నగదు గెలుచుకుంది. జగిత్యాల జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, పాలకుర్తి ఎంపీపీ అనసూయ బహుమతి ప్రదానం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సింహాచలం జగన్, జగన్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పానుగంటి రాజమల్లు, సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, బైరం తిరుపతి, పందిళ్ల రాజిరెడ్డి, కొమ్ము సంజీవ్ యాదవ్, శ్రీవేంకటేశ్వర యూత్ సభ్యులు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించండి



మాట్లాడుతున్న మద్దెల శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: ప్రస్తుత ప్రభుత్వమైన కాంగ్రెస్ సింగరేణి రామగుండం రీజియన్ ఓసీ-5, ఓపెన్ కాస్ట్ పీసీ పటేల్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వాల్వో డ్రైవర్స్, హెల్పర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఓబీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఓసీ-5లో విధులు నిర్వహిస్తున్న వాల్వో డ్రైవర్స్, హెల్పర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఓబీ పటేల్ కంపెనీలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ అనుబంధ సంఘాలతోనే న్యాయం జరుగుతుందన్నారు. ముస్త్యాల సర్పంచ్ లావణ్య, నాయకులు నాగరాజు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ధర్మారం: కళాశాల, పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మారం మండలం పత్తిపాక క్రాస్‌రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై మంగళవారం విద్యార్థులు రాస్తారోకో చేశారు. మండలంలోని పత్తిపాక, నర్సింగపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులు క్రాస్‌రోడ్డుకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. కరీంనగర్ నుంచి ల్యాగలమర్రి వరకు రాత్రి హాల్టింగ్ నడిచే బస్సును రద్దు చేయడంతో ఉదయం వివిధ పట్టణాలకు వెళ్లి చదువుకునేందుకు బస్సు సౌకర్యం లేకుండా పోయిందని విద్యార్థి సంఘం నాయకుడు రేషవేని సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు అందించినా స్పందించడం లేదన్నారు. తమకు ఉదయం కరీంనగర్, చొప్పదండి పట్టణాల్లో వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించే వరకు రాస్తారోకో విరమించేది లేదని వారు పేర్కొన్నారు. ఎస్సై సత్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. ఆర్టీసీ డీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

పెద్దమ్మతల్లికి బోనాలు



బోనాలు సమర్పిస్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ కులస్తుల నేతృత్వంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. మహిళలు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. కాగా ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచు శ్రీదేవి, వైస్ ఎంపీపీ శిరీష, ముదిరాజ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్జీ-3 అధికారుల సంఘం పదవికి నామినేషన్



రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ అధికారుల సంఘం అధ్యక్ష పదవికి ఆర్జీ-3 ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి నామినేషన్ వేశారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్ నామినేషన్ వేశారు. సింగరేణిలో అధికారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా నామినేషన్ పత్రాలను జీఎం ఎస్.సుధాకర్ రావుకు అందజేశారు. ఓసీపీ-2 ప్రాజెక్టు అధికారి కుర్మ రాజేందర్, ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, సర్వే డీజీఎం జైలబుద్దీన్, సీహెచ్‌పీ డీజీఎం కాశీ విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.